| అపొస్తలుల కార్యములు 11వ అధ్యాయము | | Acts 11 |
|---|---|---|
| జనులును దేవుని వాక్యమునంగీకరించిరని అపొస్తలులును యూదయ నందంతటనున్న సహోదరులును వినిరి. | 1 | And the apostles and brethren that were in Judaea heard that the Gentiles had also received the word of God. |
| పేతురు యెరూషలేమునకు వచ్చినప్పుడు సున్నతిపొందినవారు నీవు సున్నతి పొందని వారియొద్దకు పోయి వారితో కూడ | 2 | And when Peter was come up to Jerusalem, they that were of the circumcision contended with him, |
| భోజనము చేసితివని అతనితో వాదము పెట్టుకొనిరి. | 3 | Saying, Thou wentest in to men uncircumcised, and didst eat with them. |
| అందుకు పేతురు - మొదటనుండి వరుసగా వారికి ఆ సంగతి ఈలాగు వివరించి చెప్పెను. - | 4 | But Peter rehearsed the matter from the beginning, and expounded it by order unto them, saying, |
| నేను యొప్పే పట్టణములో ప్రార్థన చేయుచుండగా పరవశుడ నైతిని, అప్పుడొక దర్శనము నాకు కలిగెను అది ఏదనగా - నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటి వంటియొక పాత్ర ఆకాశమునుండి దిగి నా యొద్దకు వచ్చెను. | 5 | I was in the city of Joppa praying: and in a trance I saw a vision, A certain vessel descend, as it had been a great sheet, let down from heaven by four corners; and it came even to me: |
| దానివైపు నేను తేరిచూచి పరీక్షింపగా, భూమియందుండు చతుష్పాద జంతువులును, అడవి మృగములును ప్రాకెడి పురుగులును ఆకాశపక్షులును నాకు కనబడెను. | 6 | Upon the which when I had fastened mine eyes, I considered, and saw fourfooted beasts of the earth, and wild beasts, and creeping things, and fowls of the air. |
| అప్పుడు - పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దము నాతో చెప్పుట వింటిని. | 7 | And I heard a voice saying unto me, Arise, Peter; slay and eat. |
| అందుకు నేను - వద్దు ప్రభువా నిషిద్ధమైనవి అపవిత్రమైనవి ఏదియు నానోట ఎన్నడును పడలేదని చెప్పగా, రెండవ మారు | 8 | But I said, Not so, Lord: for nothing common or unclean hath at any time entered into my mouth. |
| ఆ శబ్దము ఆకాశమునుండి - దేవుడు పవిత్రము చేసినవి నీవు నిషిద్ధమైనవిగా ఎంచవద్దని ఉత్తరమిచ్చెను. | 9 | But the voice answered me again from heaven, What God hath cleansed, that call not thou common. |
| ఈలాగు ముమ్మారు జరిగెను తరువాత అదంతయు ఆకాశమునకు తిరిగి తీసుకొనిపోబడెను. | 10 | And this was done three times: and all were drawn up again into heaven. |
| వెంటనే కైసరయ నుండి నా యొద్దకు పంపబడిన ముగ్గురు మనుష్యులు మేమున్న యింటియొద్ద నిలిచియుండిరి. | 11 | And, behold, immediately there were three men already come unto the house where I was, sent from Caesarea unto me. |
| అప్పుడు ఆత్మ - నీవు భేదమేమియు చేయక వారితో కూడ వెళ్లుమని నాకు సెలవిచ్చెను. ఈ ఆరుగురు సహోదరులు నాతోకూడ వచ్చిరి. మేము కొర్నేలి యింట ప్రవేశించితిమి. | 12 | And the Spirit bade me go with them, nothing doubting. Moreover these six brethren accompanied me, and we entered into the man's house: |
| అప్పుడతడు - నీవు యొప్పేకు మనుష్యులను పంపి పేతురు అను మారుపేరుగల సీమోనును పిలిపించుము. నీవును నీ యింటివారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో | 13 | And he shewed us how he had seen an angel in his house, which stood and said unto him, Send men to Joppa, and call for Simon, whose surname is Peter; |
| ఆ మాటలు అతడు నీతో చెప్పునని, తన ఇంట నిలిచి తనతో చెప్పిన ఒక దేవదూతను చూచిన సంగతి మాకు తెలిపెను. | 14 | Who shall tell thee words, whereby thou and all thy house shall be saved. |
| నేను మాటలాడ నారంభించినప్పుడు, పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను. | 15 | And as I began to speak, the Holy Ghost fell on them, as on us at the beginning. |
| అప్పుడు - "యోహాను నీళ్లతో బాప్తిస్మమిచ్చెను గాని మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురు" అని ప్రభువు చెప్పిన మాట నేను జ్ఞాపకము చేసుకొంటిని. | 16 | Then remembered I the word of the Lord, how that he said, *John indeed baptized with water; but ye shall be baptized with the Holy Ghost.* |

| | | |
|---|---|---|
| కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్లు దేవుడు వారికి కూడా సమానవరము అనుగ్రహించియుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటి వాడనని చెప్పెను. | **17** | Forasmuch then as God gave them the like gift as he did unto us, who believed on the Lord Jesus Christ; what was I, that I could withstand God? |
| వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక - అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసియున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరిచిరి. | **18** | When they heard these things, they held their peace, and glorified God, saying, Then hath God also to the **Gentiles** granted repentance unto life. Isa 2:2, Mal 1:11, Matt 8:11, Luke 13:29, Acts 10:45, Acts 14:27, Rom 15:9, Eph 3:6, Rev 5:9, Rev 7:9, Rev 14:6 |
| స్తెఫను విషయములో కలిగిన శ్రమనుబట్టి చెదరిపోయినవారు యూదులకు తప్ప మరి ఎవరికిని వాక్యము బోధింపక ఫేనీకే, కుప్ర, అంతియొకయ ప్రదేశముల వరకు సంచరించిరి. | **19** | Now they which were scattered abroad upon the persecution that arose about Stephen travelled as far as Phenice, and Cyprus, and Antioch, preaching the word to none but unto the Jews only. |
| కుప్రీయులు కొందరును, కురేనీయులు కొందరును వారిలో నుండిరి. వీరు అంతియొకయకు వచ్చి, గ్రీసు దేశపు వారితో మాటలాడుచు ప్రభువైన యేసును గూర్చిన సువార్తప్రకటించిరి | **20** | And some of them were men of Cyprus and Cyrene, which, when they were come to Antioch, spake unto the Grecians, preaching the LORD Jesus. |
| ప్రభువు హస్తము వారికి తోడైయుండెను గనుక నమ్మిన వారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి. | **21** | And the hand of the Lord was with them: and a great number believed, and turned unto the Lord. |
| వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో నున్న సంఘపువారు విని బర్నబాను అంతియొకయ వరకు పంపిరి. | **22** | Then tidings of these things came unto the ears of the church which was in Jerusalem: and they sent forth Barnabas, that he should go as far as Antioch. |
| అతడు వచ్చి దేవుని కృపను జూచి సంతోషించి ప్రభువును స్థిరహృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను. | **23** | Who, when he came, and had seen the grace of God, was glad, and exhorted them all, that with purpose of heart they would cleave unto the Lord. |
| అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు. బహు జనులు ప్రభువు పక్షమున జేరిరి. | **24** | For he was a good man, and full of the Holy Ghost and of faith: and much people was added unto the Lord. |
| అంతట అతడు సౌలును వెదకుటకు తార్సునకు వెళ్ళి అతనిని కనుగొని అంతియొకయకు తోడుకొని వచ్చెను. | **25** | Then departed Barnabas to Tarsus, for to seek Saul: |
| వారు కలిసి ఒక సంవత్సరమంతయు సంఘములో నుండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి. | **26** | And when he had found him, he brought him unto Antioch. And it came to pass, that a whole year they assembled themselves with the church, and taught much people. And the disciples were called Christians first in Antioch. |
| ఆ దినములయందు ప్రవక్తలు యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చిరి. | **27** | And in these days came prophets from Jerusalem unto Antioch. |
| వారిలో అగబు అను ఒకడు నిలువబడి భూలోకమంతట గొప్ప కరవు రాబోవు చున్నదని ఆత్మ ద్వారా సూచించెను. అది క్లౌదియ చక్రవర్తి కాలమందు సంభవించెను. | **28** | And there stood up one of them named Agabus, and signified by the Spirit that there should be great dearth throughout all the **world**: which came to pass in the days of Claudius Caesar. |
| అప్పుడు శిష్యులలో ప్రతివాడును తన తన శక్తి కొలది యూదయలో కాపురమున్న సహోదరులకు సహాయము పంపుటకు నిశ్చయించుకొనెను. | **29** | Then the disciples, every man according to his ability, determined to send relief unto the brethren which dwelt in Judaea: |
| అలాగున చేసి బర్నబా సౌలు అనువారిచేత పెద్దల యొద్దకు దానిని పంపిరి. | **30** | Which also they did, and sent it to the elders by the hands of Barnabas and Saul. |